## మానవీయ కోణంలో ఆరోగ్యశ్రీ సేవలను పునరుద్ధరించాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రి యాజమన్యాలు మానవీయ కోణంలో ఆలోచించి ఆరోగ్య శ్రీ సేవలు పునరుద్దరించాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ సూచించారు. బుధవారం ఆయన సిద్దిపేటలో విలేకరులతో మాట్లాడారు.ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేయడం వలన పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ సేవల నిలిపివేతపై వెనక్కి తగ్గాలన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రూ.5 లక్షలు ఉన్న ఆరోగ్య శ్రీని రూ.10 లక్షలకు పెంచుకోవడం జరిగిందన్నారు. గడిచిన 21 నెలలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.1779 కోట్లు ఆరోగ్య శ్రీ కింద ప్రైవేటు ఆసుపత్రులకు ప్రభుత్వం చెల్లించిందన్నారు. కొత్తగా 163 రకాల ఖరీదైన వైద్య సేవలను ఆరోగ్య శ్రీలో చేర్చడం జరిగిందన్నారు. రెండు రోజుల్లోనే వంద కోట్లు ప్రైవేటు ఆసుపత్రులకు విడుదల చేసిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా హాస్పిటల్ యాజమాన్యాలు అర్థం చేసుకోవాలన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## ఎమ్మెల్సీ కవితకు ఆహ్వాన పత్రిక అందజేత

**వర్గల్, సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త):** ప్రసిద్ధ వర్గల్ శ్రీవిద్యాసరస్వతి శరన్నవరాత్రి మహోత్సవాల ఆహ్వాన పత్రికను బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 22న జరిగే అంకురార్పణ మహోత్సవానికి ఎమ్మెల్సీ కవిత హాజరు కానున్నట్లు తెలిపారు. మొదటగా శ్రీ విద్యా సరస్వతి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కంకణధారణ కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు.



కవితకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న కలెక్టర్ హైమావతి

## మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** మహిళలు ఆరోగ్యంతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. బుధవారం పట్టణంలోని మాతాశిశు సంరక్షణ కేంద్రంలో స్వస్థ్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ ం ఈనెల 17 నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక కేంద్రాలు, బస్తీ దావాఖానాలలో, ఎఎమ్, సిహెచ్‌సిలలో మహిళలకు, బాలికలకు మెడికల్ క్యాంపులతో పాటు బ్లడ్ డొనేషన్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించే శిబిరాలలో ప్రత్యేకమైన వైద్య నిపునులచే వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఇంట్లో కూడా మహిళలు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని, చిన్న, చిన్న సమస్యలను ఇంతే కాద అని నిర్లక్ష్యం చేయవద్దన్నారు. మహిళల ఆరోగ్య రక్షణ కోసం ఆరోగ్యశాఖతోపాటు మహిళా శిశు సంక్షేమశాఖల సమన్వయంతో షెడ్యూల్ ప్రకారం ఎనిమిది రకాల చికిత్సలు నిర్వహించనున్నట్లు వివరించారు. గతంలో శరీరక శ్రమ ఎక్కువ ఉండేదని అందుకే పూర్వీకులు జబ్బుల బారిన పడలేదని, కానీ ఇప్పుడు 90శాతం ఆహారంతో పాటు శరీర శ్రమ లేని కారణంగానే రోగాల బారిన పడుతున్నారన్నారు. మంచి ఆహారాల వల్ల రోగాలు దరి చేరవని ప్రకృతిలో ముగన, పప్పు దినుసులు, ఆకు కూరలు పంట పొలాలలో పండించుకుని తినడం ఆరోగ్యానికి మేలు అన్నారు. అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ మాట్లాడుతూ మహిళలు కుటుంబంలోని అందరి బాద్యతలు చూసుకుంటారు కానీ వారి ఆరోగ్యం పట్ల శ్రద్ద తీసుకోరని, కుటుంబ మహిళలు, పెద్దలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో మహిళలు అందరూ ఆరోగ్య పరీక్షలు చేపించుకోవాలని, ఈ విషయాన్ని ఏ ఎన్‌ఎమ్‌లు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. అనంతరం ఆసుపత్రిలో వైద్యశిబిరాలను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ధనరాజ్, డిసిహెచ్‌వో అన్నపూర్ణ, ప్రోగ్రాం ఆఫీసర్ ఆనంద్, హాస్పిటల్ సూపరిండెంట్ రమేష్‌రెడ్డితో పాటు స్పెషలిస్ట్ డాక్టర్లు ఉన్నారు.

## సింగూరుకు కొనసాగుతున్న వరద నీరు

### దిగువకు ఆరు గేట్ల ద్వారా నీటి విడుదల



సింగూర్ ప్రాజెక్టు

**పుల్‌కల్, సెప్టెంబరు 17(ప్రభాతవార్త):** సింగూరు ప్రాజెక్టుకు వరద ప్రవాహం తగ్గడం లేదు. ఎగువన కర్ణాటక, మహారాష్ట్ర ప్రాం తాల నుండి వరద నీరు వచ్చి చేరుతూనే ఉన్నది. బుధవారం ఆరు క్రస్ట్ గేట్ల ద్వారా వరద నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టులోకి ఇన్ ఫ్లో 47,695, ఔట్ ఫ్లో...50,751 క్యూసెక్కులుగా నమోదయింది. ఆరు క్రస్ట్ గేట్ల ద్వారా 48,242 క్యూసెక్కులు, జల విద్యుత్ ఉత్పత్తి గేట్ గుండా 1,849 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 120 క్యూసెక్కులు, హెచ్ఎం డబ్ల్యుఎస్కు 80, మిషన్ భగీరథకు 70 క్యూసెక్కులు, 390 క్యూసెక్కులు ఆవిరి అవుతుం డగా మొత్తం ఔట్ ఫ్లో 50,751 క్యూసెక్కులుగా నమోదయింది. బుధవారం ప్రాజెక్టులో 520.595 మీటర్లకు 16.870 టీఎంసీల నీటి నిల్వలున్నాయి.

## యూరియా పంపిణీపై అధికారుల తనిఖీ

**కంగ్టి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** మండల కేంద్రంతోపాటు తడ్కల్‌లో యూరియా పంపిణీపై ఏడిఏ కె.నూతన్‌కుమార్, కంగ్టి మండల వ్యవసాయ అధికారి వి.హరీష్‌పవార్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. తదుపరి రైతులకు నానో యూరియా మరియు నానో డిఏపి ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. డీలర్లకు ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా తెచ్చిన ఎరువులు అమ్మకూడదని కఠినంగా ఆదేశాలు జారీ చేశారు. అలాగే రైతులు పంట నమోదు ఈ నెలాఖరులోగా తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## రోడ్డుపై వరి నాట్లు వేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**నారాయణఖేడ్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :**

నారాయణఖేడ్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి ఏ ఒక్క రూపాయి పని కూడా చేయలేదని నారాయణఖేడ్ బైపాస్ రోడ్‌లో గుంతలు పడి ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలలో నీరు ఆగి పట్టణ ప్రజలకు తీవ్రంగా ఇబ్బందులు గురవుతున్నారని రోడ్డు పైన వరి నాట్లు వేసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్ మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు లాయక్,గోపాల్,మనూర్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్‌రావు పటేల్, ఖేడ్ మండల పార్టీఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్, మాజీ సర్పంచ్లు సంగప్ప, సంజీవ్, మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్, నాయకులు మాల్గొండ, బషీర్, విఠల్,రాజు ముదిరాజ్, నర్సింలు, తదితరులు ఉన్నారు.



రోడ్డుపై నాట్లు వేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్‌వెంకటస్వామి

**మెదక్, ప్రభాతవార్త ప్రతినిధి :**

ప్రజా సంక్షేమానికే ప్రజా పాలన అందిస్తున్నాం అని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం మెదక్ జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించామన్నారు. అనంతరం వివిధ రంగాల్లో మెదక్ జిల్లా ప్రగతి నివేదికను తెలిపారు. మహాలక్ష్మి పథకంతో జిల్లాలో ఇప్పటివరకు 3 కోట్ల 55 లక్షల సార్లు మహిళలు ఉచిత రవాణా సౌకర్యం వినియోగించుకున్నారని చెప్పారు. దీనిద్వారా మహిళకు 87 కోట్ల 81 లక్షల లబ్ధి జరిగిందన్నారు.గృహజ్యోతి పథకం ద్వారా లక్ష 27 వేల 381 విద్యుత్ వినియోగదారులకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ బిల్లు అందించి 69 కోట్ల 19 లక్షల సబ్సిడీ అందించడం జరిగిందన్నారు. రైతు భరోసా కింద 2,62,043 మంది రైతుల ఖాతాల్లో 220 కోట్ల 84 లక్షల రూపాయలు జమచేయడం జరిగింది. అలాగే రైతు రుణమాఫీ పథకం ద్వారా ఇప్పటివరకు 87,491 మంది రైతులకు 645 కోట్ల 41 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగింది.రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పథకానికి రూ. 10 లక్షలు పెంచడంద్వారా జిల్లాలో 25,826 మంది చికిత్సలు పొందగా, అందుకుగాను ప్రభుత్వం 68 కోట్ల 84 లక్షలు ఖర్చు చేసింది. జిల్లాలో కొత్త మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీలను ప్రారంభించడం జరిగింది. కొత్త మెడికల్ కాలేజీ బిల్డింగ్‌కు రూ.180 కోట్లు, నర్సింగ్ కాలేజీ బిల్డింగ్‌కు రూ.26 కోట్లు మంజూరు చేయడం జరిగింది. అదేవిధంగా వంట గ్యాస్ పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 26 వేల 796 మంది వినియోగదారులకు 4 లక్షల 68,195 గ్యాస్ సిలిండర్లు 500 రూపాయలకే పంచి ఇవ్వడం జరిగింది. దీని కోసం ప్రభుత్వం 13 కోట్ల 18 లక్షల రూపాయలు సబ్సిడీ అందించింది. ప్రజా పంచాయతీ వ్యవస్థ ద్వారా జిల్లాలో 2 లక్షల 32 వేల 579 కుటుంబాలకు చౌక ధర దుకాణాల ద్వారా సెప్టెంబర్ మాసానికి 4,850 మెట్రిక్ టన్నుల సరకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అడిసినల్ కలెక్టర్ నగేష్ గౌడ్, మ్మెల్యే మైనంపల్లి రోహిత్, ఎస్పీ శ్రీనివాస్‌రావుతో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న మంత్రి





మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి

## మతోన్మాదులకు బుద్ధి చెప్పాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

**హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కుల, మతాలకు అతీతంగా సాగిన పోరాటం అని ఈ పోరాటాన్ని మతోన్మాద శక్తులు కుల, మతాల మద్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తూ చరిత్రను వక్రీకరించాలని చూస్తున్నాయని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మండి పడ్డారు. బుధవారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరాస్తాలో తమ పార్టీ శ్రేణులతో కలిసి సాయుధ పోరాట వీరులు అణభేరి ప్రభాకర్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు పీడనకు గురౌతున్న ప్రజలందిరిని ఒక్కటి చేసి 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులకే ఉందన్నారు. నాటి చరిత్రకు ఎలాంటి సంబందం లేని మతోన్మాదులు మేమే ఆ పోరాటానికి వారసులమని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ం ప్రజలకు ఆత్మగౌరవంతో పాటు తలెత్తుకునేలా చేసిందని, అయ్యా, బాంచెన్ దొర అనే ఒక్కోక్కడిని నిటారుగా నిలబెట్టిందని గుర్తు చేశారు. కమ్యూనిస్టుల పోరాటాల వల్లనే భూ సంస్కరణ చట్టం వచ్చిందని దాని వల్లనే పేదల చేతుల్లో భూములు ఉన్నాయని గుర్తు చేశారు. నాటి అమరవీరుల స్పూర్తితో సమస్యల పరిష్కారానికి ప్రజలు పోరాటాలకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్, సత్తిరెడ్డి, మావో, రవికుమార్, శ్రీనివాస్, నాయకులు గుగులోతు శివరాజ్, నాగరాజు, కొయ్యడ కొమురయ్య,రాజునాయక్ ఉన్నారు.

## సమాజ సేవలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

### న్యాయమూర్తి కవితాదేవి

**జహీరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**

పట్టణంలోని ఆచార్య డిగ్రి కళాశాల ఆధ్వర్యంలో మండల పరిధిలోని అల్గోల్ గ్రామంలో యూనిట్-3 ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో నిర్వహించిన వ్యాడిక్టరీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి కవితా దేవి హాజరై గ్రామస్థులను, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ సిఐ శివలింగం, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల హరి కుమార్, కళాశాల డైరెక్టర్ వెంకటరామిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమారాణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నందు గౌడ్, దత్తు, అధ్యాపకులు రమేష్, నర్సింలు, నికిత, నవీన, దీపిక, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఇసుక సరఫరా

### కార్మిక శాఖ మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకట్ స్వామి

**నర్సాపూర్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త**

ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ప్రభుత్వం సరసమైన ధరలకే ఇసుకను అందించడం జరుగుతుందని కార్మిక శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం నర్సాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టీజీఎండీసీ ఆధ్వర్యంలో నర్సాపూర్ మండలం మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇసుకబజార్‌ను, మోడల్ ఇందిరమ్మ ఇల్లును, వైకుంఠ ధామం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వివేక్ వెంకటస్వామి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందన్నారు. నల్గొండ నుంచి వస్తున్న ఇసుకకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కేవలం ఒక్క మెట్రిక్ టన్నుకు రవాణా చార్జి కింద 1200 చెల్లించి గ్రామ కార్యదర్శి ద్వారా టోకెన్ తీసుకొని వస్తే ఇసుకను ఇవ్వడం జరుగుతుందన్నారు.. ఇసుక మాఫియాను తొలగించాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్యేయమని ఆయన తెలిపారు. మెదక్ జిల్లాకు 10 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ప్రస్తుతం 32, 40 శాతం ఇండ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు గతంలో పుస్తెలు మెట్టెలు పెట్టి వైద్యం చేయించుకునే వారని కాంగ్రెస్ ప్రభుత్వ వచ్చిన తర్వాత రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు10 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 27 వేల మంది రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య చికిత్సలు చేయించుకున్నారని ఆయన తెలిపారు .అందుకోసం 900 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 800 లక్షల కోట్లు అప్పులు చేసి పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భయపడకుండా మంచి పరిపాలన అందిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మెదక్ జిల్లాకు 20వేల కొత్త రేషన్ కార్డులు రాష్ట్రానికి 17 లక్షల కొత్త రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. పేదలకు మూడు పూటలా సన్న బియ్యంతో అన్నంతినాలనే ఉద్దేశంతో 12 వేల కోట్లు ఖర్చు చేసి సన్న బియ్యం అందించడం జరుగుతుందన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధికి ఎక్కువ నిధులు వచ్చేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికోసం ప్రభుత్వం జిల్లా, నియోజకవర్గ స్థాయిలో శాండ్ బజారులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులు రవాణా ఖర్చు కింద 1200 చెల్లించి పంచాయతీ కార్యదర్శి ద్వారా టోకెన్ తీసుకువస్తే శాండ్ బజార్ లో మెట్రిక్ టన్ను చొ ప్పున ఇసుకను తీసుకెళ్లాలన్నారు . ఇసుక నల్గొండ నుంచి రావడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం నర్సాపూర్ శాండ్ బజార్.లో 1100 మెట్రిక్ టన్నుల ఇసుక ఉందని తెలిపారు. అనంతరం నర్సాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయ సమీపంలో ప్రభుత్వం తరఫున నిర్మించిన మాడల్ ఇందిరమ్మఇల్లును, నర్సాపూర్‌లోని వైకుంఠ ధామాన్ని మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ నాగేష్ ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి, ఆర్డిఓ మహిపాల్ రెడ్డి,తాసిల్దార్ శ్రీనివాస్, టిఎస్ఎండిసి ప్రాజెక్ట్ డైరెక్టర్ సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు





మాట్లాడుతున్న వెంకటస్వామి

## అప్పుల బాధతో అన్నదాత ఆత్మహత్య

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 17,ప్రభాతవార్త:** అప్పులబాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధి కామారం తండాలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ నారాయణగౌడ్ కథనం ప్రకారం... తండాకు చెందిన రవీందర్(44), కవిత దంపతులు కాగా తనకున్న రెండు ఎకరాల్లో కూరగాయల పంటలను సాగు చేస్తూ ఇద్దరు కూతుళ్ల వివాహం చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు కురగాయల పంట పూర్తిగా పాడై నష్టపోయాడని, కూతుళ్ల వివాహనికి చేసిన అప్పు, ఇంటి నిర్మాణానికి చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక సతమతమయ్యేవాడని కటుంబసభ్యులు తెలిపారు. మంగళవారం సాయంత్రం వ్యవసాయ పొలానికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. రాత్రి అయిన రవీందర్ ఇంటికి తిరిగిరాకపోవడంతో బుధవారం ఉదయం వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి చూడగా అక్కడ ఉన్న పూరిగుడిసెలో ఉరి వెసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య కవిత ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కుక్కల దాడిలో ఉపాధ్యాయుడికి గాయాలు

**సిర్గాపూర్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సుల్తాన్‌బాద్‌లో ఊర కుక్కల బెడద అధికమయింది. గ్రామానికి వెళ్లే రోడ్లపై కుక్కలు గుంపులు గుంపులుగా తిరిగాడుతుండటంతో అటుగా వెళ్లేందుకు ప్రజలకు జంకుతున్నారు. గ్రామంలోని నల్లవాగు గురుకుల పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులు ఏసురాజుపై బుధవారం కుక్కలు దాడి చేసి గాయపర్చాయి. కుక్కల దాడిలో గాయపడ్డ ఉపాధ్యాయులు ఏసురాజును సిర్గాపూర్‌లోని ఆసుపత్రిలో చేర్పించి చికిత్సలు అందచేశారు. గ్రామంలో కుక్కల బెడద అధికంగా ఉందని, కుక్కల బెడద తొలగేలా చర్యలు తీసుకోవాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి

**కొల్చారం, సెప్టెంబరు 17(ప్రభాతవార్త):** ప్రతి సంవత్సరం భాద్రపద మాస శుక్ల తృతీయ విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. శ్రీవిశ్వకర్మ మహర్షి దేవశిల్పి, విశ్వనిర్మాతగా ప్రసిద్ధి చెందారు. లోకంలో సృష్టి శక్తి, నిర్మాణ వైభవం, శిల్పకళ, వాస్తుశాస్త్రం – ఇవన్నీ ఆయన కృప ప్రసాదమే. విశ్వకర్మ మహర్షి స్వర్గం, ద్వారక, హస్తినాపురం వంటి అనేక అద్భుత నగరాలను నిర్మించారని పురాణాలు చెబుతున్నాయి. ఆయన స్మరణతో ప్రతి కర్మలో నైపుణ్యం, సృజనాత్మకత, శ్రద్ధ కలుగుతుందని నమ్మకం. ఈ జయంతి సందర్భంగా కొల్చారం గ్రామంలో విశ్వకర్మ జయంతి ఘనంగా నిర్వహించటం జరిగింది, మండల అధ్యక్షులు వడ్ల ప్రభాకర్ చారి, గ్రామ అధ్యక్షులు కమ్మరి దుర్గపతిచారి మాట్లాడుతూ... మనమందరం శ్రమను గౌరవిస్తూ, పనిని పూజలాగా భావిస్తూ, నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని సంకల్పం చేసుకుందాం. విశ్వకర్మ ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో శ్రేయస్సు, సృజనాత్మకత, సమృద్ధి నిండాలని కోరుకుంటున్నాం అని చెప్పారు, అలాగే విశ్వకర్మ విగ్రహం ను భాగ్యనగర ట్యాంక్ పై నెలకొల్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌చారి, వీరస్వామి, నర్సింలుచారి, దశరత్‌చారి, సిద్ధిరాములుచారి, శ్రీనివాస్‌చారి, బ్రహ్మచారి, క్రిష్ణమూర్తిచారి, వున్నారు.

## గంజాయి విక్రేత అరెస్ట్

### వ్యక్తి నుంచి 195 గ్రాముల గంజాయి, సెల్‌ఫోన్ స్వాధీనం

**కొమురవెల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :** కొమురవెల్లి శివారులోని దాచారం గుట్ట వద్ద గంజాయి సేవిస్తూ విక్రయించడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తిని పట్టుకొని 195 గ్రాముల గంజాయి, సెల్‌ఫోన్, మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు చేర్యాల సిఐ శ్రీను తెలిపారు. కొమురవెల్లి పోలీసు స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ చింతల్‌కు చెందిన కుంభ భూమరాజు గంజాయి సేవిస్తూ విక్రయించడానికి ప్రయత్నిస్తున్నారని వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు సిదిపేట టాస్క్ ఫోర్సు, కొమురవెల్లి పోలీసులు సంయుక్తంగా దాడి చేసి పట్టుకున్నారని తెలిపారు. గ్రామాలలో ఎక్కడైనా గంజాయి అమ్ముతున్నట్లు లేదా కలిగి ఉన్నారని సమాచారం తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసు అధికారులు 8712667445,8712667446, 8712667447 నంబర్లకు కాల్‌చేసి తెలియజేయాలన్నారు. గంజాయి అమ్మిన కలిగి ఉన్న సేవించిన చట్ట పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో కొమురవెల్లి ఎస్ఐ రాజు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





వివరాలను వెల్లడిస్తున్న చేర్యాల సిఐ శ్రీను

# పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ సాధన కోసం సకల జనులు పోరాడారు...వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. 2023 డిసెంబర్ 7న అందరి ఆశీర్వాదంతో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాలు ప్రజల అకాంక్షలతో ఏర్పడిన ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో వారి ఆశయాలను ముందుకు తీసుకుపోతుందన్నారు. ఎన్నో పోరాటాలుచేసి సాధించుకున్న తెలంగాణలో అందరూ సుఖసంతోషాలతో ఉండేలా ప్రజా పాలన అందించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ సర్కారు పేదల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం జరిగిందని.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్.. పదేళ్లుగా ఎదురుచూసిన రేషన్‌కార్డులు అందించడం జరిగిందని చెప్పారు. ప్రతి ఒక్కరికి సన్న బియ్యంతోపాటు సన్న వడ్లకు రూ. 500 బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. రైతు రుణమాఫీతో పాటు రైతు భరోసా అందించి రైతులను ఆదుకున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్లు గరిమాఅగ్రవాల్, అబ్దుల్ హమీద్, సీపీ డాక్టర్ అనురాధ, జిల్లా గ్రంథాల చైర్మన్ కెడం లింగమూర్తి, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు**

జిల్లా కలెక్టరేట్‌లో విశ్వకర్మ జయంతి వేడుకలను బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవిశ్వకర్మ మహర్షి చిత్రపటానికి మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శిల్పం, యంత్రం, సాంకేతిక పరిజ్ఞానం విశ్వకర్మతోనే ప్రారంభమైందన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా విశ్వకర్మ జయంతిని బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించామన్నారు. ఆయన చరిత్ర భవిష్యత్ తరాలకు తెలవాలన్నారు. కార్యక్రమంలో కలెక్టర్, అదనపు కలెక్టర్లు, సీపీ, బిసి సంక్షేమశాఖ అధికారులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న అధికారులు

**కేశంపేట, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**
ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కేశంపేట మండల కేంద్రంలోని మండలప్రజాపరిషత్, తహసీల్దార్‌కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ ఆజాం అలీ, ఎంపిడివో రవిచంద్రకుమార్‌రెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించారు. జాతీయజెండాను మండల పరిధిలోని ప్రతి గ్రామాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు యువకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డి, మాజీ సర్పంచులు యెన్నం శ్రీధర్‌రెడ్డి, తలసాని వెంకట్‌రెడ్డి, కార్యాలయసిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, యువకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**పూడూరులో...**


జెండాను ఆవిష్కరిస్తున్న ప్రత్యేక అధికారిణి జయసుధ, ఎంపిడిఓ పాండు

**పూడూరు, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**
పూడూరు మండలంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో ప్రత్యేక అధికారిణి జయసుధ, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు విజయ్‌కుమార్‌లు జాతీయజెండాను ఆవిష్కరించారు. మండలప్రభుత్వకార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు జాతీయజెండాను ఎగురవేశారు. ఈకార్యక్రమాల్లో ఎంపిడిఓ పాండు, ఆయాగ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, పలుశాఖల అధికారులు, మహిళా, యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ కార్యాలయాలపై రెపరెపలాడిన జాతీయ జెండా...**


జాతీయ జెండా అవిష్కరణలో పాల్గొన్న అధికారులు

**కొడంగల్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**
ప్రజాపాలనదినోత్సవ వేడుకలను కొడంగల్‌తోపాటు మండల పరిధిలోని వివిధగ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ప్రజాపాలనదినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కొడంగల్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్, కడా కార్యాలయంలో కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ఉషశ్రీ, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, పిఎసిఎస్ కార్యాలయంలో పిఎసిఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్తలతోపాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై ఆయాశాఖల అధికారులు జాతీయజెండాను ఎగురవేశారు.

**దమ్మాయిగూడలో...**


జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకట్‌రెడ్డి

**కీసర, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**
దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జాతీయజెండా ఆవిష్కరించారు. అనంతరం సాయుధపోరాటంలో పాల్గొన్నవారిని గుర్తుచేసుకుని నివాళులు అర్పించారు. స్వచ్ఛత సేవ 2025 కార్యక్రమంలో భాగంగా గ్రామ,పట్టణ ప్రాంతాల పరిసరాల పరిశుభ్రతపై అవగాహన తడి,పొడి చెత్త వేరుచేయడంపై ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో మానవహారం, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిఈఈ బాలమురళి, మున్సిపల్ మేనేజర్ వెంకటేశం, కీసర పంచాయతీ కార్యదర్శి గంగన్న, చీర్యాల గ్రామపంచాయతీ కార్యదర్శి నారాయణగౌడ్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మొయినాబాద్‌లో...**

**మొయినాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**
ఘనంగా మొయినాబాద్ తహసీల్దార్ కార్యాయలంలో ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. బుధవారం ఉదయం ఎమ్మార్వో గౌతమ్‌కుమార్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యాక్రమంలో తహసీల్దార్ వినోద్‌కుమార్, ఆర్ఐ రాజేశ్వర్, సీనియర్ అసిస్టెంట్ సురేందర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరు వీడాలి

**-భారత నాస్తికసమాజం జిల్లా కన్వీనర్ ఆర్కే నాగని**

**చేవెళ్ల, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**
సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరు విడాలని,బహుజనులకు రాజ్యాధికారం దక్కాలని భారత నాస్తిక సమాజనం జిల్లా కన్వీనర్ ఆర్కే నాగని అన్నారు. పెరియార్ ఇవి రామస్వామి 147వ జయంతి సందర్భంగా బుధవారం చేవెళ్లలోని అంబేద్కర్‌విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. భారత నాస్తికసమాజం జిల్లాకన్వీనర్ ఆర్కే నాగని మాట్లాడుతూ పెరియార్ ఇవి రామస్వామి చేసిన సామాజికపోరాటాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆదిమసమాజం నుండి ఆధునికసమాజం వరకు మనిషి హేతుబద్ధంగా, శాస్త్రీయంగా ఆలోచించడంవల్లనే ప్రగతి సాధ్యపడుతుందన్నారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజేష్, కొజ్జంకి జైపాల్, ప్రకాష్, చంటి, సింగప్పగూడ రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### అంకితభావంతో సేవలను అందించిన తహసీల్దార్ ఆజం అలీ

**-బదిలీపై వెళ్తున్న తహసీల్దార్‌ను సన్మానించిన మాజీ జెడ్పిటిసి**

**కేశంపేట, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**
బదిలీపై వెళుతున్న కేశంపేట తహసీల్దార్ ఆజాం అలీని కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగాసన్మానించారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన అధికారి తహసీల్దార్ ఆజాం అలీ అని అన్నారు. రెవిన్యూసమస్యల పరిష్కారంలో విశేషమైన సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో రవిచంద్రకుమార్‌రెడ్డి, కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి శ్రవణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న రాజశేఖర్‌రెడ్డి


జెండావందనం సమర్పిస్తున్న యాటగీతనర్సింహ్మా

**వికారాబాద్‌లో...**

**వికారాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**
బిజెపిపార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం ముందు జాతీయజెండాను ఎగురవేసి మహనీయులను స్మరించుకున్నారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు సైతం నిర్వహించారు. ఇందులోభాగంగా ఆర్యవైశ్య కల్యాణమండపంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో 500మంది నాయకులు రక్తదానం చేశారు. ఈశిబిరాన్ని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పాల్గొని వీక్షించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఆమనగల్లులో...**

**ఆమనగల్లు, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**
ఆమనగల్లు మండలంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవం ఘనంగా జరిగింది. ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఎగురవేసి వందనం సమర్పించారు. అధికారులు అధ్యక్షతన జరిగిన జెండావిష్కరణ కార్యక్రమంలో అధికార పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. మార్కెట్ కార్యాలయం వద్ద చైర్మన్ యాట గీతనర్సింహ్మా వైస్‌చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండాకు వందనం సమర్పించారు. మున్సిపాలిటీ కార్యాలయం వద్ద కమిషనర్ శంకర్‌నాయక్ అధ్యక్షతన జెండా ఎగుర వేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ జాతీయ జెండాలు ఎగురవేసి ప్రజాపాలన దినోత్సవం జరుపుకోగా, బిజేపి పార్టీ తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకుంది.

**పోచారం మున్సిపల్‌లో...**

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**
తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా పోచారం మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ పతకాన్ని ఎగురవేసి విమోచన దినోత్సవ వేడుకలు బుధవారం జరుపుకున్నారు. బిజెపిపార్టీ మున్సిపల్ అధ్యక్షుడు నానావత్ సురేశ్‌నాయక్ ఆధ్వర్యంలో జాతీయపతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో బిజెపి జాతీయనాయకులు నానావత్ బిక్కునాథ్‌నాయక్, తౌర్యనాయక్, మున్సిపల్ కమిషనర్‌తోపాటు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి ఫోటోఎక్స్‌పోకు కెఎల్ఆర్‌కు ఆహ్వానం

**-మామిడిపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీతో భేటీ**

**- బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి**

**- మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ లక్ష్మారెడ్డి**


ఫోటో ఎక్స్‌పో రాష్ట్రసదస్సు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కెఎల్ఆర్

**మహేశ్వరం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియా గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరగనున్న హైదరాబాద్ ఫోటోట్రేడ్ ఎక్స్‌పోకు ముఖ్య అతిథిగా రావాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని ఆహ్వానించారు. తుక్కుగూడ కార్యాలయంలో హైదరాబాద్ ఫోటో ఎక్స్‌పో రాష్ట్ర సదస్సు పోస్టర్‌ను కెఎల్ఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫోటో, వీడియా గ్రాఫర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని అన్నారు. ఈనెల 19, 20, 21వ తేదీల్లో నార్సింగి ఓం కన్వెన్షన్ జరిగే వర్క్ షాపులో ఫోటోగ్రఫీలో వచ్చే ఆధునాతన మార్పులను వివరిస్తామని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. అంతకుముందు బడంగ్‌పేట కార్పొరేషన్ మామిడిపల్లిగ్రామంలో ఈ నెల 22 నుంచి 27వరకు జరిగే శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలకు రావాలని ఆలయకమిటీ సభ్యులు లక్ష్మారెడ్డికి ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వేదపండితులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

### నాగారంలో ఘనంగా స్వచ్ఛతా హీ సేవా


నాగారంలో ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్ భాస్కర్‌రెడ్డి

**కీసర, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**
దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న స్వచ్ఛతా హీ సేవా, తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకుని నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుభ్రత, ప్రజాపాలన వివిధ ప్రత్యేక కార్యక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కమిషనర్ జెండా ఎగురవేసి స్వచ్ఛత ప్రతిజ్ఞను పురపారక సిబ్బంది, ప్రభుత్వపాఠశాల విద్యార్థులు, యువతతో కలిసి పఠించారు. అనంతరం పట్టణంలోని ప్రధానవీధులలో స్వచ్ఛతార్యాలీ నిర్వహించి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పట్టణంలోని రోడ్లు, పార్కులు, ప్రభుత్వభవనాల పరిసరాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి చెత్త తొలగింపు, శుభ్రత చర్యలు తీసుకోవడం జరిగింది.అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పరిశుభ్రత మన భాధ్యత మాత్రమే కాదు,మన సంస్కృతిలో కూడా ఒక ముఖ్య భాగం అన్నారు.ప్రతి పౌరుడు పరిశుభ్రతకు కట్టుబడి ఉంటేనే ఆరోగ్యం అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ సంతోష్‌కుమార్,మేనేజర్ సురేష్‌రెడ్డి,రెవెన్యూ ఆఫీసర్ నాగేశ్వర్‌రావు,టౌన్ ప్లానింగ్ ఇంచార్జి తిరుపతిరెడ్డి,ఎన్విరాల్‌మెంట్ ఇంజనీర్ శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### మార్చిన రీజినల్ రింగ్ రోడ్ అలైన్మెంట్‌ని వెంటనే వెనక్కి తీసుకోవాలి

**-రైతు సంఘం రాష్ట్రం పగడాల యాదయ్య**

**-పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**


ఆందోళన చేస్తున్న రైతులు

**మాడ్గుల, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**
రీజనల్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్‌ని తక్షణమే మార్చాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు పగడాల యాదయ్య డిమాండ్‌చేశారు. బుధవారం అన్నబోయిన పల్లి పరిధిలోగల సాగర్ హైవేపైన రీజనల్ రింగ్ రోడ్ భూ నిర్వాసితులు పెద్ద ఎత్తున ర్యాలీగావచ్చి రాస్తారోకో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టి అనంతరం రోడ్డుపై బైఠాయించారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ... వందల ఎకరాలు ఉన్న భూస్వాముల భూములను కాపాడడం కోసం పేద, సన్న, చిన్నకారు రైతులభూములను రీజనల్‌రింగ్‌రోడ్డు పేరుతో ఆక్రమించుకోవడం దౌర్జన్యమని వివరించారు. కావాలనే పేదరైతుల భూములను కోల్పోయేలా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అలైన్మెంట్ మార్చిందని, తక్షణమే పాత అలైన్‌మెంట్ విధానాన్ని అమలుచేయాలని ఈసందర్భంగా ఆయన తెలిపారు. కాంగ్రెస్‌ప్రభుత్వం అంటే రైతులప్రభుత్వం అని పేదలప్రభుత్వమని చెబుతూనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదరైతుల భూములను లాక్కోవడం దౌర్జన్యమని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 2013 భూసేకరణ చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా మొదట ప్రతిపాదించిన అలైన్మెంట్‌ని అమలు చేయాలని ఈసందర్భంగా డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో రైతుసంఘం ఆధ్వర్యంలో భూనిర్వాసితులను ఏకంచేసి రాబోయేకాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఈసందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. ఈపోలీసుల అక్రమ అరెస్టులు ఉద్యమాలను ఆపలేవని యాదయ్య అన్నారు. శాంతియుతంగా ధర్నా చేస్తుంటే రైతులను నిర్దాక్షిణ్యంగా ఈడ్చుకుపోయి యాచారం పోలీసులు అరెస్ట్‌చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కానుగుల వెంకటయ్య ప్రజాసంఘాల నాయకులు గుమ్మడి కురుమయ్య పిప్పళ్ల శివశంకర్ అంకగళ్ల కుమార్ భూనిర్వాసితుల సంఘం అధ్యక్షులు దొడ్డి పరమేష్ భూనిర్వాసితులు యాదయ్య, వెంకటయ్య,కృష్ణయ్య,నిర్మల,సువర్ణ, లక్ష్మయ్య శంకర్, చెన్నారెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, చిట్టెమ్మ, యాదమ్మ, పరంధాములు, నారాయణ, పర్వత్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, భారతమ్మ, రాములమ్మ, యాదిరెడ్డి రమేష్‌బాబు, శ్రీనివాసు, శ్రీరాములు, మల్లయ్య, ముత్యాలమ్మ నరసమ్మ, శంకరయ్య, శీను, చెన్నయ్య, తుల్జా వాసురాం, శ్రీనివాస్ తది తరులు పాల్గొన్నారు.

### శామీర్‌పేటలో ప్రజాపాలనదినోత్సవ వేడుకలు

**శామీర్‌పేట, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**
శామీర్‌పేట ఉమ్మడి మండలంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించారు. బుధవారం శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో, అదేవిధంగా తూంకుంట, అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపాల్టీల కార్యాలయాలవద్ద ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాకాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ యాదగిరిరెడ్డి, తూంకుంట మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ జ్యోతి, అలియాబాద్ మున్సిపల్ కార్యాలయంవద్ద కమిషనర్ చంద్రశేఖర్, మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వెంకటనర్సింహ్మారెడ్డి, మూడుచింతలపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ పవన్‌కుమార్‌లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అదేవిధంగా శామీర్‌పేట ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి ఎంపిడిఓ సంపత్‌కుమార్, మూడుచింతలపల్లి మండల ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి ఎంపిడిఓ రత్నంరాజ్‌లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ప్రజాపాలన వేడుకల్లో జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచులు మాజీ కౌన్సిలర్లు, పలుపార్టీల నాయకులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కారు తథ్యం

**-మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్**


ఆమనగల్లులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్, బిజేపి నేత తల్లోజు ఆచారి

**ఆమనగల్లు, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**
ప్రజలను వంచిస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలపై ప్రజలలో విశ్వాసం సన్నగిల్లుతుందని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్ అన్నారు. రెండు పార్టీల అసమర్థపాలనతో ప్రజలు పూర్తిగా విసుగెత్తిపోయారని, తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారురావాలని ఆయన తనఅభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఆమనగల్లు పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో బుధవారం గువ్వల బాల్‌రాజ్‌కు ఘన స్వాగతం లభించింది. బిజేపిలో చేరిన తరువాత మొదటిసారి తనసొంత నియోజకవర్గం అచ్చంపేటకు బయలుదేరుతున్న సందర్భంగా ఆమనగల్లు పట్టణంలో గువ్వల బాల్‌రాజ్‌కు కమలనాథులు భారీస్వాగత ఏర్పాట్లుచేశారు. ఈసందర్భంగా దారి పొడవున జాతీయ రహదారి రేలింగ్‌పై పార్టీ జెండాలు, ఫ్లెక్సీలతో అలంకరించి సందడి చేశారు. జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారితో కలిసి ఆయన ఆమనగల్లుకు విచ్చేసారు. ఈసందర్భంగా రాజీవ్‌చౌరస్తాలో కార్యకర్తలనుద్దేశించి గువ్వల బాల్‌రాజ్ ప్రసంగించారు. దేశాభివృద్ధి కొరకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేస్తున్న కృషి విలువకట్టలేనిదన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఒకేపార్టీ పాలనసాగిస్తే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. డబుల్ ఇంజన్ సర్కారుకొరకు క్షేత్రస్థాయిలో పనిచేసేందుకు పూర్తిస్థాయిలో సన్నద్ధంగా కృషి చేయాలన్నారు. బిజెపిలో చేరిన తరువాత పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు తనలో మరింత ఉత్తేజాన్నిచ్చాయన్నారు. రానున్నరోజులలో నల్లమల అడవులలో కాషాయం జెండా ఎగురవేస్తానని ధీమా వ్యక్తంచేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురవేయడానికి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా కృషిచేసి ఆచారిని అసెంబ్లీకి పంపాలని గువ్వల బాల్‌రాజ్ పిలుపునిచ్చారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో బిజెపిప్రభుత్వం ఏర్పడడం ఖాయమని గువ్వల బాల్‌రాజ్ ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండె హరిప్రసాద్, మండలపార్టీ అధ్యక్షుడు కెకె శ్రీను, పట్టణాధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, సీనియర్ నాయకులు గోరటి నర్సింహ్మా, చెక్కాల లక్ష్మణ్, భీమనపల్లి దుర్గయ్య, చెన్నకేశవులు, భీమనపల్లి దుర్గయ్య, సుందూరి చంద్రశేఖర్ ఉన్నారు.

## తెలంగాణ రైతాంగపోరాట వారోత్సవాలు


సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

**కొడంగల్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**
కమ్యూనిస్టులే తెలంగాణా సాయుధ పోరాటానికి వారసులు అని సిపిఐ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్‌కుమార్ అన్నారు.బుధవారం కొడంగల్‌లోని సిపిఐ పార్టీ అద్వర్యంలో తెలంగాణా రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరీ విముక్తి కోసం, నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటం తెలంగాణా రైతాంగ సాయుధపోరాటమని అన్నారు. నిజాం నిరంకుశపాలన నుంచి తెలంగాణా ప్రజలకు విముక్తి కల్పించిన కమ్యూనిస్టులేనన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లాలయ్య, బాబ్యానాయక్, శంకర్‌నాయక్, అశోక్, హుస్సేన్, రాజునాయక్, ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణా విలీన దినోత్సవాన్ని ప్రభుత్వమే ఆధికారికంగా నిర్వహించాలని సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఎండి.మైముద్ డిమాండ్ చేశారు. తెలంగాణా విలీన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కొడంగల్‌లో ఆయన మాట్లాడారు. 1947 ఆగస్టు 15న దేశవ్యాప్తంగా మూడురంగుల జెండా ఎగువేసుకొని ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకొన్నప్పటికీ హైద్రాబాద్ సంస్థానంలోని 16 జిల్లాల్లో జాతీయ జెండాను ఎగురవేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సిరుసన్ శ్యాంసుందర్, చౌడాపూర్ శ్రీనివాస్, సురేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### నకిలీ ఓట్లపై అభ్యంతరం డిఆర్ఓ విచారణ


విచారణ నిర్వహిస్తున్న డిఆర్ఓ మంగీలాల్

**ధారూరు, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**
ధారూర్ మండల పరిధిలోని ఎబ్బ నూరు గ్రామంలో 52 నకిలీ ఓట్లు ఉన్నాయని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. దీంతో బుధవారం ధారూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా రెవె న్యూ అధికారి (డిఆర్వో) మంగీలాల్ హియరింగ్ నిర్వహించారు. ఎబ్బ నూరు గ్రామస్థులను పిలిపించి అభ్యంతరాల ు తెలుసుకున్నారు. ఓటర్లు గ్రామాల్లో ఉంటారా లేదా ఇతరప్రాంతాల్లో ఆరాతీశారు. ఆయనతోపాటు తహసీల్దార్ సాజిదా బేగం, రెవె న్యూ ఇన్స్‌పెక్టర్ స్వప్న, పంచాయతీ కార్యదర్శి కల్పన, రెవె న్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### ప్రధాని జన్మదిన వేడుకలు

**యాచారం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**
యాచారం మండలకేంద్రం బిజెపి మండల అధ్యక్షులు జర్పుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరావేసి, ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్బంగా కేక్ కట్‌చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. అనంతరం ఆనాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనంచేసి తెలంగాణప్రజలకు స్వాతంత్ర్యం సాధిస్తే, నేడు మన ప్రధాని నరేంద్రమోడీ భారతదేశాన్ని ప్రపంచంలో ఉన్నతమైనస్థానంలో పెట్టి ప్రజలకు సుస్థిరమైన పాలన అందిస్తున్నారు అని గుర్తు చేసుకున్నారు. మోడీ పుట్టినరోజు సందర్భంగా యాచారం మండలకేంద్రంలో రక్తదానశిబిరం నిర్వహించారు. దాదాపు 25మంది రక్తదానంచేసి మరొక ప్రాణానికి దాతలు కాగలిగారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజి మండల అధ్యక్షులు మేకల యాదగిరి రెడ్డి, నాగిని యాదయ్య, ముదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, తాండ్ర రవీందర్, కొండా మధుకర్‌రెడ్డి, ఆంబోజి జగదీశ్‌యాదవ్, గొల్లపల్లి జంగయ్యగౌడ్, కుమ్మరిగూడెం పురుషోత్తం, రాయకంటి విజయ్‌కుమార్, పల్లపు నరేష్, మాధం జంగయ్య, నాయిని పాండు, కొందూరి రామనాథం, ముదిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, దేవరకొండ ఈశ్వర్, బొక్క బాలవర్ధన్‌రెడ్డి, గౌర లక్ష్మణ్, నడుకుడి కృష్ణ, పత్తి రాజు, బోడ్డు బాష, సంతోష్‌గుప్తా, సాటు మల్లేష్, కుంటి రాజుయాదవ్, జాపాల నర్సింహా, జాపాల శ్రీనివాస్, నీలం రమేష్,కొండాపురం నాగరాజు, సంగేమ్ శ్రీనాథ్, కుంచారం సందీప్‌రెడ్డి, గంగల శ్రీశైలం, మారగోని శేఖర్, పుప్పాల శాంతికుమార్ బూతరాజు నాగరాజు, యెడల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

### అధైర్య పడవద్దు అండగా ఉంటాం

**-ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి**

**పెద్దేముల్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**
అధైర్య పడవద్దు అండగా ఉంటామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ మండలం గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన బలవంతురెడ్డి ఇటీవల మరణించడంతో బుధవారం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి భాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బలవంతురెడ్డి మృతికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేస్తూ, బాధిత కుటుంబానికి అధైర్యపడవద్దని అండగా తాముంటామని భరోసా కల్పించారు. ఎమ్మెల్యేవెంట బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో యండి రియాజ్, కోటపల్లి మార్కెట్‌కమిటి వైస్‌చైర్మెన్ ఎస్.నారాయన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉప్పరి మల్లేశం, యువనాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, సాయిని శ్రీనివాస్‌రెడ్డి, సర్దార్‌ఖాన్ ఉన్నారు.

### పంటల నమోదును పరిశీలించిన ఎడిఓ

**ఆమనగల్లు, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**
ఆమనగల్లు మండలం చింతలపల్లి గ్రామంలో బుధవారం వ్యవసాయ అధికారులు పంటల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. సాగు చేస్తున్న పంటల వివరాలను రైతుల ద్వారా తెలుసుకొని వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఆమనగల్లు డివిజన్ వ్యవసాయ అధికారిని శోభారాణి చింతలపల్లి గ్రామంలో ఏవో శ్రీనివాస్‌గౌడ్‌తోకలిసి పర్యటించి అధికారులు చేపడుతున్న పంటల నమోదు ప్రక్రియను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎడిఎ శోభారాణి పలువురు రైతులతో మాట్లాడి పంటల దిగుబడులు, సాగు వివరాలు, ఎరువుల వినియోగాల అంశాలపై రైతులలో తలెత్తుతున్న సందేహాలను నివృత్తిచేశారు. పంటల నమోదు కార్యక్రమం ప్రతిరైతు తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. నమోదుతో రైతుకు అనేక ప్రయోజనాలు ముడిపడి ఉన్నాయని తెలిపారు. సాగులో రసాయనాల బదులు సేంద్రియ ఎరువులను అధికంగా వినియోగించుకోవాలని ఆమె రైతులకు సూచించారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

### గ్రామ అభివృద్ధిపై దృష్టిపెట్టండి

**-కేశంపేట మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డి**

**కేశంపేట, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**
నూతనంగా నియమితులైన అధికారులు గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కేశంపేట మాజీ జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డి అన్నారు. నూతనంగా నియమితులైన గ్రామ పరిపాలన అధికారులను మండల కేంద్రంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పరిపాలన అధికారులను నియమించినట్లు ఆమె పేర్కొన్నారు. గ్రామాలలో ఉన్న సమస్యలను గుర్తించి ప్రజలకు సేవలు అందించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆజం ఆలి, మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, అధికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

## అమరవీరుల ఆశయాలను ప్రజాపాలన ప్రభుత్వం నెరవేరుస్తుంది

### బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**చేర్యాల/ధూళిమిట్ట, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** ప్రజల కోసం ప్రాణ త్యాగం చేసిన వీరులను స్మరించుకుంటూ అమరవీరుల ఆశయాలను ప్రజాపాలన ప్రభుత్వం నెరవేరుస్తుందని బీసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం తెలంగాణ సంస్మరణ దినోత్సవం సందర్భంగా ధూళిమిట్ట మండలం వీర భైరాన్‌పల్లి గ్రామంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అమరవీరుల స్థూపానికి, చారిత్రాత్మక బురుజు వద్ద పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిలు పాల్గొనగా ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ 1948 ఆగస్టు 27 అర్ధరాత్రి రజాకారుల దాడిలో 118 మంది గ్రామస్థులు బలయ్యారని ఆ పోరాటంతోనే 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని గుర్తు చేశారు. వారి స్ఫూర్తితో నీళ్ళు, నిధులు, నియమకాలు, సంక్షేమ, అభివృద్ధి దిశగా ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. ఈ పోరాటాల గడ్డను సిఎం దృష్టికి తీసుకెళ్లి భైరాన్‌పల్లిలో అమరవీరుల స్మారకం నిర్మాణానికి చర్యలు చేపట్టెందుకు కృషి చేస్తానన్నారు. అలాగే అమరవీరుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు.

**ఉద్యమాలకు పురిటిగడ్డ వీర భైరాన్‌పల్లి : ఎంపి**

**ధూళిమిట్ట, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** ఉద్యమాలకు పురిటిగడ్డ వీర భైరాన్‌పల్లని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ధూళిమిట్ట మండలంలోని వీర భైరాన్‌పల్లిలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆనాటి నైజం రజాకార్లతో వీరోచిత పోరాటం చేసి అమరులైన భైరాన్‌పల్లి అమరవీరుల స్థూపం, బురుజువద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంపి చామల మాట్లాడుతూ 118 మంది బలిదానాలే ఈ విమోచన దినోత్సమని భైరాన్‌పల్లిని వీరభైరాన్‌పల్లిగా మార్చుకునేలా తక్షణమే ప్రభుత్వం గెజిట్ విడుదల చేసేలా ప్రయత్నం చేస్తానని అన్నారు. ఎంతో మంది ప్రజాప్రతినిధులు ఇక్కడి వచ్చినా ఎలాంటి అభివృద్ధి చేయలేదని, కాని నేను తక్షణమే నా ఎంపి నిధుల నుండి రూ.10లక్షల నిధులు మంజూరు చేస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాజలింగం, మాజీ జెడ్పీటీసి గిరికొండల్‌రెడ్డి, నాయకులు చెట్కూరి కమలాకర్, వెంకన్నచారి, జీవన్‌రెడ్డి, కోల సాయిలు, కొమ్మురవి, దాసరి శ్రీకాంత్, బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**చేర్యాల, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** ప్రజాపాలన దినోత్సవంగా సందర్భంగా మండల వ్యాప్తంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రభుత్వ, ప్రైవేటు వివిధ పార్టీ కార్యాలయాల్లో జాతీయ పతాన్ని ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**కొమురవెల్లి దేవాలయ కార్యాలయం ఎదుట...**



కొమురవెల్లి దేవాలయ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఈవో వెంకటేశం

**కొమురవెల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రజా పరిపాలన సందర్భంగా బుధవారం శ్రీ కొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవాలయ కార్యాలయంలో ఈవో వెంకటేశం జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో ఏఈవో బుద్ది శ్రీనివాస్, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ధర్మకర్తలు మోహన్‌రెడ్డి, అల్లం శ్రీనివాస్, లింగంపల్లి శ్రీనివాస్, ఆలయ అర్చకులు, సిబ్బంది, పూజారులు, వేద పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో...**




గజ్వేల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది

**గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బుధవారం మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అక్టోబర్ 2 వరకు నిర్వహించే స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని మున్సిపల్ కార్యాలయం నుండి పాండవుల చెరువు వరకు ర్యాలీ తీసి ప్రారంభించారు. అనంతరం అక్కడ ఉన్న చెత్తను శుభ్రం చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, ఆర్‌వో, ఆర్‌ఐలు, జేఏవో, సానిటరీ ఇన్‌స్పెక్టర్, ఇన్‌డోర్, ఔట్‌డోర్ సిబ్బంది, మెప్మా ఆర్‌పిలు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను తహసీల్దార్ తనిఖీ

**సిర్గాపూర్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** మండలంలోని నల్లవాగు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను బుధవారం తహసీల్దార్ హేమంత్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ విఠల్‌తో విద్యాబోధన, అభ్యాసనలపై సమీక్షించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** విశ్వకర్మ భవన్‌లో నిర్వహించిన భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొని విశ్వకర్మ సమాజానికి మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితోపాటు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, విశ్వకర్మ సంగం అధ్యక్షులు సత్యం చారి, అంతన్నగారి రమేష్ చారి యువత అధ్యక్షులు మచ్చేందర్ ముదిరాజ్, నాయకులు మాల్గొండ, చింటూ నరేష్, నర్సింలు, విశ్వకర్మ సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.



భూపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న విశ్వకర్మ సంఘం నాయకులు

# విశ్వకర్మ చరిత్ర భవిష్యత్ తరాలకి తెలియపరచాలి

### మంత్రి వివేక్ వెంకటస్వామి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి

**మెదక్ టౌన్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** విశ్వకర్మ జయంతి సందర్భంగా బుధవారం మెదక్‌జిల్లా కలెక్టరేట్‌లో శ్రీవిశ్వకర్మ మహర్షి చిత్రపటానికి మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, కలెక్టర్ రాహుల్‌రాజ్, అడిషనల్ కలెక్టర్ నగేష్, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పీ మహేందర్, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, కుల సంఘ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విశ్వకర్మ చరిత్ర భవిష్యత్ తరాలకి తెలియపరచాలన్నారు. విశ్వకర్మ జయంతి బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు. విశ్వకర్మ మహర్షి మనకు కర్మ యోగం, శిల్పకళ, నిర్మాణ శాస్త్రం, యాంత్రిక విజ్ఞా నానికి ఆది పితామహుడిగా భావిస్తారని చెప్పారు. మనం ఉత్సవం జరుపుకోవడమే కాకుండా, విశ్వకర్మ మహర్షి బోధించిన శ్రమకు గౌరవం, కర్మకు ప్రాధాన్యం, నైపుణ్యానికి విలువ అనే సందేశాన్ని మన జీవితంలో ఆచరణలో పెట్టుకోవాలి తెలిపారు. ప్రతి పని చిన్నది పెద్దది అని చూడకుండా, కష్టపడి, నిజాయితీతో పనిచేస్తేనే మన జీవితం సార్థకమవు తుంది. జయంతి సందర్భంగా మనమందరం శ్రమకు గౌరవం ఇవ్వాలని, నైపుణ్యాన్ని పెంపొం దించుకోవాలని, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సంకల్పిద్దాంఅని పేర్కొన్నారు.

## బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలి

**నంగునూర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** ఔటర్ రింగ్ రోడ్ పనులలో భాగంగా మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో నిర్మించిన బ్రిడ్జి పనులు పూర్తి చేయకపోవడంతో బాటసారులు, గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ వేణు చక్రవర్తిలు అన్నారు. బుధవారం వారు పాలమాకులలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పనులు వేగవంతంగా జరిగాయని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన ఏ ఒక్క పని కూడా పూర్తి చేయడం లేదని అన్నారు. బ్రిడ్జి పనులు వెంటనే పూర్తిచేసి ప్రజలు ఇబ్బందులను తొలిగించాలన్నారు. కరీంనగర్ రోడ్డుకు వరంగల్ రోడ్డుకు అనుసంధానంగా ఉన్న రింగ్ రోడ్డు బ్రిడ్జి పనులు చేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి వినియోగం లోకి తేవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఓజాల్, బాలమల్లు, మాజీ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వేణు, మానాన్ భూపాల్, రాంబాబు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

**చిన్నకోడూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :** పెత్తందారి వ్యవస్థపై తిరుగుబాటు చేసి పోరాటం చేసిన తెలంగాణ లెజెండ్ చాకలి ఐలమ్మ అని బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కామిని శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు కామిని ఉమేష్‌చంద్ర, మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ అన్నారు. చిన్నకోడూరు మండల కేంద్రంలో బుధవారం చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటు కోసం రజక సంఘం ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమ సమాజ నిర్మాణం కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం అమోఘమన్నారు. త్వరలో విగ్రహం ఏర్పాటుచేసి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు చేతుల మీదుగా ఆవిష్కరించుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు పిస్నింటి అబ్బిరెడ్డి, పానుగంటి రమేష్, ఎం.డి. సాదిక్, పంపరి కనకయ్య, రాచకొండ బిక్షపతి, బంక పోచయ్య, దాతలు గొల్లపెల్లి మల్లారెడ్డి, కర్నె కన్నరెడ్డి, బీరయ్య, పెసరి భాస్కర్, ఇట్టబోయిన శ్రీకాంత్, రజక సంఘం అధ్యక్షులు కర్రోళ్ల నర్సింహులు, మిద్దెల శ్రీనివాస్, సంఘం సభ్యులు కర్రోళ్ల కనకయ్య, తోటపల్లి రాజేష్, మిద్దెల సంతోష్, రేపాక పోచయ్య, మిద్దెల లక్ష్మీపతి, చౌదారం చంద్రం, శ్రీనివాస్, యాదగిరి, లింగం, ప్రభాకర్, రమేష్, బిక్షపతి పాల్గొన్నారు..

## స్వచ్ఛతాహి సేవలో ప్రజలు భాగస్వాములు కావాలి

### మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్

**దుబ్బాక, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** ప్లాస్టిక్ రహిత పరిశుభ్రతతో కూడిన స్వచ్ఛ దుబ్బాక సాధనే లక్ష్యంగా పురపాలికను తీర్చిదిద్దుతామని, దానిలో భాగంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతా హిసేవ కార్యక్రమంలో పురపాలిక ప్రజలు భాగస్వామ్యం కావాలని దుబ్బాక మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ తెలిపారు. స్వచ్ఛోత్సవ్ లో భాగంగా నేటి నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు నిర్వహించనున్న స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పురపాలిక సిబ్బందితో కలిసి ప్రతి వీధుల గుండా స్వచ్ఛతా హి సేవా ర్యాలీ నిర్వహించి, తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద మానవ హారం, ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ప్రజారోగ్యాన్ని మెరుగుపరచుకోవడం, స్వచ్ఛత సంస్కృతిని పెంపొందించుకోవడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. దానిలో భాగంగా బహిరంగ ప్రదేశాల పరిశుభ్రత, పారిశుద్ధ్య సిబ్బందికి ఆరోగ్య శిబిరాల నిర్వహణతో పాటు ఈ నెల 25వ తేదీన ఒకరోజు, ఒక గంట, కలిసి స్వచ్ఛత (ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్) అనే స్వచ్ఛత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలిక మేనేజర్ శ్రీనివాస్, సీనియర్ అకౌంటెంట్ అనిల్ రెడ్డి, వార్డు అధికారులు, మెప్మా, పురపాలిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**హుస్నాబాద్ టౌన్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** ప్రజలు సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగాఉండాలని మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్ అన్నారు. బుధవారం బిఎస్ఎన్ఎల్ కార్యాలయం నుండి నెహ్రూ చౌరస్తా వరకు ఉన్న మురుగు కాల్వలను శుభ్రం చేయడంతో పాటు పెరిగిన పిచ్చి మొక్కలు, గడ్డిని స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా తొలగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు వారంలో కనీసం రెండు రోజులు వారి ఇంటితో పాటు వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేకుంటే వర్షం నీరు నిలిచి దోమలు తయారై సీజనల్ వ్యాదుల బారిన పడే ప్రమాదం లేకపోలేదన్నారు. ప్రతీ ఒక్కరు స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొవడంతో పాటు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇంచార్జీ మేనేజరు సంపత్‌రావు, సానిటరీ ఇన్స్‌పెక్టర్ బాల ఎల్లం, అధికారులు సంతోష్, ప్రసాద్, శంకర్, రవికుమార్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## చాట్లపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో బుధవారం మెడిసిటీ ఆసుపత్రి వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు కంటి పరీక్షలు, వివిధ రకాల పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయిబాబా, వైద్యులు శ్రావణి, రమణి, నేహా, హేమశ్రీ, త్రివేణి, ఫార్మాసిస్ట్ కావ్య, బాబుగౌడ్, రాజు పాల్గొన్నారు.

## ఆవంచ, రెడ్డిపల్లి గ్రామాలను సందర్శించిన ఉత్తరప్రదేశ్ సర్పంచులు

**నర్సాపూర్ రూరల్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** మండలంలోని ఆహ్వాంచ రెడ్డిపల్లి గ్రామాలను ఉత్తరప్రదేశ్ వివిధ జిల్లాలకు చెందిన అధికారులు, సర్పంచులు శిక్షణలో భాగంగా బుధవారం సందర్శించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన అధికారులు సర్పంచులు తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెవలప్మెంట్ (టిజిఐఆర్‌డి)లో శిక్షణపొందుతూ అనిల్‌కుమార్ మార్గదర్శకంలో క్షేత్ర పర్యటన (ఎక్సుపోజర్ విసిటు) లో భాగంగా నర్సాపూర్ మండలంలోని ఆవంచ, రెడ్డిపల్లి గ్రామాలను సందర్శించారు. యంపిడీఓ ఆధ్వర్యంలో ఇక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి క్షేత్రస్థాయిలో వారు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ముఖ్యంగా పంచాయతీలో జరుగుతున్న వివిధ పనులు తడిచెత్త పొడి చెత్త పారిశుద్ధం పంచాయతీ నిధుల సమీకరణ ఉపాధి పనులు అందులో వాటర్ హార్వెస్టింగ్ నర్సరీ అగ్రి అలైడ్ వర్కులు, స్వయం సహాయక సంఘాల పనితీరు గురించి తెలుసుకున్నారు. వీటితో పాటు వివిధ ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే అంగన్వాడి, పాఠశాలలు, నర్సరీ, ఫారం, పండు మొదలైన వాటిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో యంపిడీఓ మధులత, డియల్పిఓ సాయిబాబా, యంపిఓ శ్రీనివాస్, ఏపిఓ అంజిరెడ్డి ఏపియం సంగమేశ్వర్, కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, గ్రంథాల సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డిలు, టిపి మురళి, ఐకెపి సిసిలు, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికలు

**పాపన్నపేట, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మెదక్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికలు నిర్వహించారు. వీటిని పాపన్నపేట కాంప్లెక్స్ హెచ్‌ఎం మహేశ్వర్ ప్రారంభించారు. ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుండి కబడ్డీ క్రీడాకారులు హాజరయ్యారు. ఈ పోటీలలో బాల బాలికలను 12 మందేసి చొప్పున 24 మందినీ ఎంపిక చేశారు. వీరు ఈ నెల 25 నుండి నిజామాబాద్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ ఎంపికలో కబడ్డీ అసోషియేషన్ కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షులు కుమార్, జాయింట్ సెక్రెటరీ శ్రీకాంత్, రాజా గౌడ్, శశికుమార్ రవి, కోశాధికారి పి.రవి మధు, ఆంజనేయులు, శ్రీను, రేణుక, లాజర్, గీత, మీనా తదితరులు పాల్గొన్నారు..

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మీసం మహేందర్‌యాదవ్

**చిన్నకోడూరు, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్న ప్రజాపాలనతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని ఎల్లాయిపల్లిలో బుధవారం డబుల్ బెడ్ రూం కాలనీలో తాగునీరు లేక ఇబ్బందులు పడుతుండడంతో బోర్ పనులను ప్రారంభించి మాట్లాడారు. సిద్దిపేట నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ చొరవతో జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్‌వెంకటస్వామి ఆదేశాల మేరకు బోరు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ సర్కారు ముందుకు సాగుతుందన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి బోరు మంజూరు చేచించిన హరికృష్ణ, బోరు మంజూరు చేసిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామిలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కాలనీ వాసులు మీసం మహేందర్‌యాదవ్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఉడుత జయంత్, సందబోయిన పర్శరాం, రాజేష్, నముండ్ల వినోద్, శేషు, ప్రశాంత్, నాగరాజు యాదవ్, చంద్, మీసం మహేందర్, నిమ్మల నరేష్, మల్లయ్య పాల్గొన్నారు.

## గుమ్మడిదలలో రక్తదాన శిబిరం

**గుమ్మడిదల సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర భాజపా పార్టీ పిలుపు మేరకు సేవ పక్షం వర్క్ షాప్ లో భాగంగా రక్తదానం శిబిరాన్ని గుమ్మడిదల మండల అధ్యక్షులు కావలి ఐలేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా బిజెపి అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి హాజరయ్యారు. అనంతరం లబ్ధిదారులకు ప్రీమియం వాలంటరీ బ్లడ్ సెంటర్ ఏ యూనిట్ ఆఫ్ తలసాని వెల్ఫేర్ సొసైటీ వారి బ్లడ్ డొనేషన్ సర్టిఫికెట్లను ఆమె చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గోవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు రాజు, రవీందర్‌రెడ్డి, మాజీ మహిళా మోర్చా అధ్యక్షురాలు సృజనలక్ష్మి, మాజీ మండల అధ్యక్షులు యాదగిరి, రాఘవరెడ్డి, బుచ్చగారి రాంరెడ్డి, నాయకులు జైపాల్‌రెడ్డి, ముత్యాలు గౌడ్, సత్యనారాయణ, ఉపాధ్యక్షులు సంజీవ, సాయికుమార్, మహిపాల్ రెడ్డి భూత్ అధ్యక్షులు శివరాత్రి రాజు, తాళ్ల నరసింహ రాయి రాజశేఖర్ రెడ్డి, సామల యాదగిరి, కుమ్మరి భాగ్య, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు

## రూ.6 లక్షల ఎల్‌ఓసి అందజేత

**జగదేవ్‌పూర్, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన పొన్నాల మల్లమ్మ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా చికిత్స నిమిత్తం బిజెపి మండలఅధ్యక్షుడు దాసరి అయిలయ్య చొరవతో రూ. 6 లక్షల ఎల్‌ఓసిని బాధితురాలి భర్త బాల్‌నర్సయ్యకు బిజెపి నాయ కులు అజిత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధితో మల్లమ్మ చికిత్స పొందుతుండగా ఈ విష యాన్ని మెదక్ ఎంపి రఘునందన్‌రావు దృష్టికి మండల పార్టీ అధ్యక్షుడు అయిలయ్యయాదవ్ తీసుకెళ్లగా బాధితురాలికి రూ.6లక్షల ఎల్‌ఓసి అందించడం జరిగిందన్నారు.

# ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు



జాతీయ జెండాను ఎగరవేస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్‌రెడ్డి

**మెదక్ టౌన్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి జిల్లా పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రజలందరికీ తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు బాసారన్నారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం అని చెప్పారు. రాచరిక వ్యవస్థలో నుంచి ప్రజాస్వామిక వ్యవస్థలోకి సమైక్యమైన రోజు కాబట్టి జాతీయ సమైక్యతా దినోత్సవంగా పాటిస్తున్నాం అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. భారతదేశ భౌగోళిక నిర్మాణంలో తెలంగాణ భాగం పంచుకున్న ఈ రోజును జాతీయ సమైక్యతా దినంగా మనం ఘనంగా జరుపుకుంటున్నామని, తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను పొందడం కోసం ఆనాటి యావత్ సమాజం ఉద్యమించిందని, అపూర్వ ఘట్టాలు జాతి జీవనంలో నిరంతరం సజీవంగా నిలిచిపోయాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు మెదక్, హవెలిఘనపూర్, శంకరంపేట్ మండల పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, మాజీ సర్పంచులు ఎంపిటీసీలు, బిఆర్ఎస్వి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బిజెపి కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన నేతలు

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :** ఆపరేషన్‌పోలోపేరిట పోలీసు యాక్షన్ చేపట్టిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ధీరత్వంతో భారత సైన్యం చేతిలో ఓడిన నిజాం 1948 సెప్టెంబర్ 17న లొంగిపోవడంతో తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిందని బిజెపి జిల్లా అధ్య క్షుడు బైరి శంకర్‌ముదిరాజ్ అన్నారు. తెలంగాణ విమో చన దినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి కార్యాలయం లో జాతీయజెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. విమోచన దినోత్సవంపై బిఆర్ఎస్, కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు.

**రక్తదాన శిబిరం...**

ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా వెంకటేశ్వర ఆలయంలో జిల్లా అధ్యక్షులు బైరి శంకర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం బిజెపి కార్యాలయంలో రక్తదానం శిబిరం నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో నాయకులు వంగ రామచంద్రారెడ్డి, బాసంగారి వెంకట్, కాసనిగొట్టు సంతోష్, తుంగ కనకయ్య, శివకుమార్, సంతోష్, శ్రీనివాస్, సత్యనారా యణ, ఉమారెడ్డి, జ్యోతి, లక్ష్మీ, వినోద పాల్గొన్నారు.

**మర్కుక్ మండలంలో...**



మర్కుక్ పోలీస్‌స్టేషన్ వద్ద జెండా వందనం చేస్తున్న ఎస్ఐ దామోదర్

**మర్కుక్, సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త):** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా జెండా వందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట ఎస్ఐ దామోదర్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ఎంపిడిఓ అశోక్‌కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డి, పార్టీ కార్యాలయాల ఎదుట నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**జగదేవ్‌పూర్ మండలంలో...**



విమోచన దినోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త):** మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలో వివిధ పార్టీల నాయకులు జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను జరుపుకున్నారు. అలాగే పలు ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్ వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

**గజ్వేల్‌లో...**

**గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త):** ప్రధాని నరేంద్రమోడి జన్మదినం, తెలంగాణ విమోచన దినం సందర్భంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో బుధవారం పలు కార్య క్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో నరేంద్రమోడి పేరుపై ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించడంతోపాటు ఇందిరా పార్కు చౌరస్తా వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో పలువురు బిజెపి నాయకులు, ప్రజలు రక్తదానం చేయడం జరిగింది. అలాగే ప్రభుత్వాసుపత్రిలో అన్నదానం, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆకుల నరేష్‌బాబు, గజ్వేల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు మనోహర్‌యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి మదుగురి నరసింహ, మండల అధ్యక్షుడు పంజాల అశోక్‌గౌడ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్‌కుమార్, నాయకులు బారు అరవింద్, వెంకట్‌రెడ్డి, సుభాష్‌చంద్రబోస్, రామచంద్రాచారి పాల్గొన్నారు.

## ఎస్టీ బాలికల గురుకులంను తనిఖీ చేసిన ఎంపిడిఓ

**సిర్గాపూర్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎస్టీ బాలికల గురుకులంను బుధవారం మండల అభివృద్ధిఅధికారి శారద తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను, రికార్డులను, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పట్టికలను ఎంపిడిఓ పరిశీలించారు. విద్యార్థులకై వండిన మధ్యాహ్న భోజనం రుచిని చూశారు. పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రావణితో విద్యాబోధన, అభ్యాసనలపై ఎంపిడిఓ చర్చించి పలు సూచనలు చేశారు.

## సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**న్యాల్‌కల్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** జిఓ 317 బాధితులకు ఉపశమనం కల్గిస్తూ సిఎం రేవంత్‌రెడ్డి తెచ్చిన జిఓ 190 అమలు చేయడం ఆనందంగా ఉందని జిఓ 317 బాధిత జెఏసి జిల్లా ప్రధాన కార్యదర్శి హోతి శివరాజ్ ఆనందం వ్యక్తం చేశారు. జిఓ 317ఉపాధ్యాయులతో కలిసి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి శివరాజ్ పాలాభిషేకం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హోతి శివరాజ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన జిఓ 317తో ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీరని అన్యాయం జరిగిందని, 40 మంది వరకు ఆత్మహత్యలు సైతం చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జిఓ 317 బాధితలకు ఉపశమన కల్గేలా మూడు సంవత్సరాల వరకు స్వంత జిల్లాలకు డిప్యూటేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తూ 190 జిఓను అమలు చేయడం ఆనందంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ స్పందించి జిఓ 317 రద్దయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకుని ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా చూడాలని హోతి శివరాజ్ సూచించారు.

## హైకోర్టు తీర్పును అమలు చేయాలి

**కొమురవెల్లి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** గ్రూపు-1 పరీక్షల అవకతవకలపై కాంగ్రెస్ సర్కార్ నేటీ వరకు స్పందించకపోవడం సరికాదని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గ్రూపు-1 పరీక్షల్లో హైకోర్టు ఇచ్చిన తీర్పునకు ప్రభుత్వం బాధ్యత వహించి హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. జాబ్ క్యాలెండర్ తక్షణమే ప్రకటించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. జీవో నంబరు 29 రద్దు చేయాలన్నారు. గ్రూపు-1 పరీక్షల నిర్వహణలో టిజిపిఎస్సీ పూర్తిగా విఫలమైందన్నారు. టిజిపిఎస్సీ కమిషన్ చైర్మన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలన్నారు. కాంగ్రెస్ సర్కారు గ్రూపు-1 అభ్యర్థులకు బహిరంగ క్షమాపణ చెప్పి హైకోర్టు తీర్పును అమలు చేయాలన్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేత

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** మండల పరిధి చందాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న తోటవ్వ విద్యార్థులకు బుధవారం క్రీడాదుస్తులను అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్‌రెడ్డి, పాఠశాల చైర్మన్ లావణ్య, పంచాయతీ కార్యదర్శి సంతోష్, సిద్దిరాములు పాల్గొన్నారు. విద్యార్థులకు క్రీడాదుస్తులు అందించిన తోటవ్వను ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.



పూజా కార్యక్రమాలు చేస్తున్న దృశ్యం

## గుమ్మడిదలలో విశ్వకర్మ జయంతి

**గుమ్మడిదల సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :** మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీ, దోమడుగులో విశ్వకర్మ జయంతి వేడుకలు యజ్ఞ హోమాలను విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి హాజరై విశ్వకర్మ సమాజ అభివృద్ధికి చేయూత నిచ్చేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభిశెట్టి రాజశేఖర్, వెంకటేష్, రవీంద్రచారి, ఆంజనేయులు చారి, లక్ష్మణ్‌చారి, దామోదర్‌చారి, సత్యనారాయణ చారి, బ్రహ్మాచారి, శంకర్‌చారి, భాస్కర్‌చారి, పద్మాచారి, బాలచారి పాల్గొన్నారు.

**నాగల్‌గిద్దలో...**



నాగల్‌గిద్దలో విశ్వకర్మ జయంతిని జరుపుకుంటున్న దృశ్యం

**నాగల్‌గిద్ద, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బుధవారం విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జయంతి వేడుకలకు బిజెపి జిల్లా కార్యదర్శి అరుణ్‌రాజ్ శేరికార్ ముఖ్య అతిథిగా హాజరై విశ్వకర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అరుణ్‌రాజ్ శేరికార్‌ను విశ్వకర్మ మందిర కమిటి బాధ్యులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రాజశేఖర్ పాటిల్, ఆలయ స్థల దాత నాగశెట్టి, బిజెవైఎం మండల అధ్యక్షులు రమేష్, హాజరయ్యారు.

**పాపన్నపేటనలో...**



చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న విశ్వకర్మ నాయకులు

**పాపన్నపేట, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** విశ్వకర్మల కార్పొరేషన్ సాధన కోసం ప్రభుత్వంతో పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పాపన్నపేట విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు వడ్ల కుబేరుడు పేర్కొన్నారు. బుధవారం విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో విశ్వకర్మ భగవానుడి చిత్ర పటానికి పూల మాల వేసి ప్రత్యేక పూజలు అనంతరం జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కమ్మరి సాయిలు,లక్ష్మణ్,వెంకటేశం, శివకుమార్,నాగరాజు, అశోక్ రఘు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**కంగ్టిలో...**



చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న విశ్వకర్మ నాయకులు

**కంగ్టి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి కార్యక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు స్థానిక శివారులోని ప్రధాన రోడ్డులో విశ్వకర్మ మాత కాళికాదేవి చిత్రపటానికి పూజలు నిర్వహించి మంగళహారతి సమర్పించారు. ఇందులో జిల్లా కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని కాళికాదేవి చిత్రపటానికి దర్శించుకున్నారు. అనంతరం విశ్వకర్మ చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ మండల అధ్యక్షులు పండరి చారి, సిద్దేశ్వర చైర్మన్ దారం వెంకన్న, పీఏసీఎస్ మాజీ చైర్మన్ మనోజ్ పటేల్,భూమా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, భీమ్రావు, హనుమాన్లు తదితరులు ఉన్నారు.

**చిన్నశంకరంపేట మండలంలో...**



కావేరి పరిశ్రమలో యజ్ఞం నిర్వహిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 17,ప్రభాతవార్త:** విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలు బుధవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల పరిధి కావేరి పరిశ్రమలో ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ కుషాంగ్ గుప్తా, చీఫ్ ఎగ్జిగ్యూటీవ్ ఆఫీసర్ విద్యాసాగర్‌లు, రాధా స్టీల్ పరిశ్రమలో సుమన్, గుప్తాలు, ఆయా పరిశ్రమలలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యజ్ఞం నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

**అల్లాదుర్గంలో...**

**అల్లాదుర్గం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బుధవారం విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విశ్వకర్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సృష్టికర్త అయిన విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని విశ్వకర్మ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు వడ్ల పాపయ్యాచారి, గౌరవ అధ్యక్షులు నారాయణచారి, కుమార్‌చారి, దుర్గేష్ చారి, నరసింహులు చారి, జనార్ధన్‌చారి, బాలరాజ్ చారి, విజయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



అల్లాదుర్గంలో విశ్వకర్మ జయంతిని జరుపుకుంటున్న దృశ్యం



మనూర్‌లో జాతీయ జండాను ఆవిష్కరిస్తున్న రఘుబాబు



సిర్గాపూర్ పాఠశాలలో...



పుల్‌కల్‌లో



సదాశివపేట పిఏసిఎస్‌లో...



ముర్తుజాపూర్‌లో...



నారాయణఖేడ్‌లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి...



నాగల్‌గిద్దలో తహసీల్దార్ కార్యాలయంలో...



అల్లాదుర్గం పోలీసుఠాణాలో...



మెదక్‌లో జాతీయ జెండాను ఎగరవేస్తున్న ఎమ్మెల్యే



చినశంకరంపేట ఎంపీడీవో కార్యాలయం ఎదుట...



రామచంద్రాపురంలో కార్పొరేటం ఆదర్శ్‌రెడ్డి...



జహీరాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



గుమ్మడిలలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న అధికారుల

**గుమ్మడిదల సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజా పాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలోని తహసీల్దార్, మండల అభివృద్ధి, మున్సిపల్ కార్యాలయం, వ్యవసాయ సహకార సంఘం, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పరమేశం, మండల అభివృద్ధి అధికారి ఉమాదేవి, మున్సిపల్ కమిషనర్ దశరథ్, పశువైద్యాధికారి అరుణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, వీరభద్ర ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్‌గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు మద్ది వీరారెడ్డి, మాజీఎంపిటిసి సురభి నాగేందర్‌గౌడ్, గోవర్ధన్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**మనూర్ మండలంలో...**

**మనూర్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల వద్ద జాతీయజండాలను ఆవిష్కరించి వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల ప్రత్యేక అధికారి రఘుబాబు, తహసీల్ కార్యాలయం వద్ద తహసీల్దార్ విష్ణువర్ధన్, పోలీసు ఠాణాలో ఎస్ఐ కోటేశ్వరరావు,ఎంఆర్‌సి వద్ద మండల విద్యాధికారి రాజశేఖర్ శెట్కార్, వ్యవసాయ కార్యాలయం వద్ద మండల వ్యవసాయ అధికారి మహేష్ చౌహాన్, వసతి గృహం వద్ద వార్డెన్ రాజిరెడ్డి, ఇందిరా గాంధీచౌక్ వద్ద బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవచారి జోషి జాతీయ జండాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంపిఓ హైమద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

**సిర్గాపూర్ మండలంలో...**

**సిర్గాపూర్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** మండలంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించి వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. సిర్గాపూర్‌లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నాగరం శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగారం శ్రీనివాస్, ఉపాధ్యాయులు లక్ష్మన్, నిహారిక, నిర్మల, మహేందర్, మధుకర్‌రెడ్డి, వరప్రకాష్, శ్రీరామ్, నాగభూషణం, రామచందర్, సంతోష్ కుమార్, సచిన్, అన్సార్, మారుతి, ఓంనాథ్, రమ్య, శివకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

**పుల్‌కల్ మండలంలో...**

**పుల్‌కల్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్‌కల్ మండలంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కృష్ణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఆనందమేరీ, పోలీసు ఠాణాలో ఎస్ఐ విశ్వజన్, సింగూరు గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆగమయ్య జాతీయ జెండాలను ఆవిష్కరించి వేడుకలను ఆనందోత్సహాలతో ఘనంగా జరుపుకున్నారు.

**చౌటకూరు మండలంలో...**

మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అనుదీప్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శంకర్, పశువైద్యశాలలో డాక్టర్ విశాల్, జడ్పీహెచ్ఎస్‌లో ప్రధానోపాధ్యాయురాలు అనురాధ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**పేట పిఎసిఎస్‌లో...**

**సదాశివపేట, సెప్టెంబరు 17(ప్రభాతవార్త):** ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పబ్బతి రత్నాకర్‌రెడ్డి, సంఘ డైరెక్టర్లు రవీందర్, గోపాల్, శేఖర్, ఏవో రమేష్, ఏఈఓలు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

**మెదక్‌లో...**

**మెదక్ టౌన్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** ప్రజా పాలన దినోత్సవంలో భాగంగా బుధవారం మెదక్ ఖిల్లా పై, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. భారతదేశానికి ఆగస్టు 15 స్వాతంత్ర్యం వస్తే, తెలంగాణ రాష్ట్రానికి సెప్టెంబర్ 17న వచ్చిందన్నారు. ఈ సందర్భంగా అమరవీరులను గుర్తుచేశారు. అనంతరం మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా 2.6 కోట్లతో ఏర్పాటుచేసిన సిటీ స్కాన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**చినశంకరంపేట మండలంలో...**

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు17,ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా ప్రజాపాలన దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీడీవో దామోదర్, తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ మాలతి, వ్యవసాయ కార్యాలయం ముందు వ్యవసాయాధికారి లక్ష్మీప్రవిణ్, పోలీస్‌స్టేషన్ ఎస్ఐ నారాయణ గౌడ్, విద్యావనరుల కేంద్రం ముందు విద్యాధికారి పుష్పవేణి ఆయా కార్యాలయాల ముందు రాజ్‌కుమార్, రాములు, పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

**రామచంద్రారపురం డివిజన్‌లో...**

**రామచంద్రాపురం, సెప్టెంబరు 17,ప్రభాతవార్త:** ఓల్డ్ రామచంద్రాపురంలోని జిహెచ్ఎంసి కార్యాలయంలో, మయూరి నగర్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో, గీత భూపాల్‌రెడ్డి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ జండాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ తదితరులు పాల్గొన్నారు.

**జాతీయ సమైక్య దినోత్సవంలో పాల్గొన్న ఆదర్శ్‌రెడ్డి...**

రామచంద్రాపురం తహసీల్దార్ కార్యాలయం, శ్రీవి గీత భూపాల్‌రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన జాతీయ సమైక్యత దినోత్సవంలో పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్పనగేష్, తహసీల్దార్ సంగ్రామ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**జహీరాబాద్ మండలంలో...**

**జహీరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** ప్రజాపాలన దినోత్సవాన్ని బుధవారం పట్టణంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాలు, ప్రైవేటు కార్యాలయాల వద్ద జాతీయ జండాలను ఆవిష్కరించి వేడుకలను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఆర్డీఓ, మున్సిపల్ కార్యాలయాల వద్ద ఆర్‌డిఓ దేవజ, కమీషనర్ డి సుభాష్‌రావు, మండల పరిషత్‌లో ఎంపిడిఓ మహేందర్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పి దశరథ్‌లు ఆయా పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు జండాను ఆవిష్కరించారు.

**ముర్తుజాపూర్‌లో...**

**న్యాల్‌కల్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** మండలంలోని ముర్తుజాపూర్ గ్రామంలో బుధవారం ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని పంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడి కేంద్రాల్లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ జండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేశ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు శ్రీకాంంత్, నాయకులు అజమ్‌పటేల్, సిరాజ్‌పటేల్, మహన్‌రెడ్డి, రమేష్‌పాటిల్, సాల్మన్ పాల్గొన్నారు.

**నారాయణఖేడ్‌లో...**

**నారాయణఖేడ్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** పట్టణంలో బుధవారం సెప్టెంబర్ 17 సందర్భంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, సబ్ కలెక్టర్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**అల్లాదుర్గంలో...**

**అల్లాదుర్గం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** అల్లాదుర్గంలోని పోలీసు సర్కిల్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సిఐ రేణుకరెడ్డి జాతీయ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ రేణుకరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు పోలీసులు చేరువగా ఉండాలన్నారు. ప్రజా పాలన పట్ల నిబద్దతతో పనిచేస్తామని పోలీసులతో సిఐ రేణుకరెడ్డి ప్రతిజ్ఞ చేయించారు.

**నాగల్‌గిద్ద మండలంలో...**

**నాగల్‌గిద్ద, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** మండలంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శివకృష్ణ, ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎంపిడిఓ మహేశ్వరరావు, పోలీసు ఠాణాలో ఎస్ఐ రామకృష్ణ, కరస్‌గుత్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ జువేరియా బేగంలు జాతీయ జండాలను ఆవిష్కరించారు.

## రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ హ్యాండ్‌బాల్ క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :** సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం లో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్‌జీఎఫ్ హ్యాండ్ బాల్ క్రీడల్లో నారాయణఖేడ్ పట్టణం లోని మైనారిటీ గురుకుల బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అండర్17 విభాగంలో నలుగురు విద్యార్థులు ఉమ్మడి జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని వీరు రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అయినట్టు జిల్లా ఎస్‌జీఎఫ్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జితేందర్, విజయ్, రమేష్ తెలిపారు. వీరు త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. జిల్లా స్థాయిలో విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయి కి ఎంపిక అయిన విద్యార్థులకు ఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రాములు వ్యాయామ ఉపాధ్యాయులు అజీజ్, సంతోష్ మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి పి.డి మరియు పి.ఇ.టి లు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు

## జెఎన్‌టియు భవన నిర్మాణాల కొలతలు చేపట్టండి

### -డిఎల్‌పిఓ అనిత ఆదేశాలు

**చౌటకూరు, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**

మండంలోని సుల్తాన్‌పూర్ జెఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల భవన నిర్మాణాల కొలతలు చేపట్టాలని సంగారెడ్డి డిఎల్‌పిఓ అనిత సూచించారు. కోర్పోలు, సుల్తాన్‌పూర్,సరాఫ్‌పల్లి గ్రామాల శివారు ప్రాంత భూముల్లో గడిచిన 10 సంవత్సరాల కిందట జేఎన్టీయూ కళాశాలను నిర్మించినా ఆస్తిపన్నులు చెల్లించకపోతుండటంతో కోర్పోలు గ్రామస్థుల ఫిర్యాదు మేరకు కలెక్టర్ ఆదేశాలతో డిఎల్‌పిఓ అనిత కోర్పోలు, సుల్తాన్‌పూర్ పంచాయితీలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. సుల్తాన్‌పూర్ పంచాయితీకి ఏడాదికి 6.90 లక్షలు ఆస్తిపన్ను చెల్లిస్తుండగా కోర్పోలు, సరాఫ్‌పల్లి పంచాయితీలకు నయా పైసా పన్ను రూపంలో చెల్లించడం లేదని నిర్ధారించారు. నిర్మాణాలను ఆన్‌లైన్‌లో ఎందరు నమోదు చేయలేదని పంచాయితీ కార్యదర్శులను డిఎల్‌పిఓ ప్రశ్నించారు. కొలతలను వెంటనే పూర్తి చేసి ఆన్‌లైన్‌లోనమోదు చేయాలని, జేఎన్టీయూకు నోటీసులు జారీ చేయాలని పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. డిఎల్‌పిఓ వెంట పంచాయితీ కార్యదర్శులు మల్లేశం, పావని, కోర్పోలు మాజీ వార్డు సభ్యులు పుట్టి మోహన్ ముదిరాజ్, సార రాజ్‌కుమార్, చందాపురం రమేష్, ముకుందం, ప్రవీణ్‌రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

# ఘనంగా విమోచన దినోత్సవం

**మెదక్ టౌన్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా బిజెపి కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెత్తందార్ల తెలంగాణ.. ప్రజల తెలంగాణగా పురుడుపోసుకున్న రోజన్నారు. ప్రధానమంత్రి మోడీ పుట్టినరోజు సందర్భంగా బిజెపి కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి నాయకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, సుభాష్‌గౌడ్, శ్రీనివాస్, ఈర్ల రంజిత్‌రెడ్డి, శంకర్‌గౌడ్, కల్కి నాగరాజ్, బాలరాజు, ఎంఎల్ఎన్ రెడ్డి, విజయ్ కుమార్, సత్యనారాయణ, శివ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్,వీణ, సంతోష్, రాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**కంగ్టి మండలంలో...**

**కంగ్టి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** మండలంలోని ఆయా గ్రామలలోని ప్రభుత్వ ప్రయివేట్ కార్యాలయంలో, పాఠశాలలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఆయా శాఖ ల అధికారులు పాల్గొన్నారు. జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శైలజ ఆధ్వర్యంలో త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు విమోచన దినోత్సవం గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంఈఓ రహిమొద్దీన్, ఆదర్శ అమ్మ కమిటీ చైర్మన్ భారతిబాయి, ఎంపీవో సుభాష్, కిఫయత్ అలీ, యశ్వంత్, అంబాజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**చిన్నశంకరంపేటలో...**

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేటలో బిజెపి మండలాధ్యక్షుడు పోగుల రాజు ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం పురస్కరించుకొని రుద్రారం గ్రామంలోని సంగమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మల్లారెడ్డి, సురేష్‌గౌడ్, మూర్తి శంకర్, నరేందర్ రెడ్డి, మేడి శ్రీను, ఆకుల రాజు, బాబు, మధు, గంగాధర్, స్వామి, రమేష్, గోపాల్, శివశంకర్, మహేష్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**సంగారెడ్డిలో...**

**సంగారెడ్డిటౌన్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** పట్టణంలోని బైపాస్ రోడ్డులో శివాజీ చౌక్‌వద్ద బిజెపి నాయకులు తెలంగాణ విమోచన దినం, ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ విమోచన దినాన్ని పురస్కరించుకుని జాతీయ జండాను ఆవిష్కరించారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోది జన్మదినాన్ని పురస్కరించుకుని పండ్లు,స్వీట్లు పంపిణీ చేసి నోటిని తీపిచేసుకున్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పవన్‌ముదిరాజ్, మురళీధర్‌రెడ్డి, గురునాథ్, బూత్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.



కంగ్టిలో జాతీయజెండాను ఎగురవేస్తున్న ఉపాధ్యాయులు



చిన్నశంకరంపేటలో...



మెదక్‌లో జాతీయగీతం ఆలపిస్తున్న బిజెపి నాయకులు



సంగారెడ్డిలో బైపాస్ రోడ్డులో...